మంగళవారం 9 జనవరి 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

వైసీపీ సినిమా అయిపోయింది.. త్వరలో ఇంటికెళ్లడం ఖాయం. ఐదేళ్లలో మీ జీవితాల్లో ఏదైనా మార్పు వచ్చిందా? - నిత్యవసరాల ధరలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చారు. జగన్ వచ్చాక రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక అన్ని ఛార్జీలనూ పెంచేశారు. స్థానిక ఎమ్మెల్యే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నా. తెలుగు ప్రజలు తెలివైన వారని అంతటా పేరుంది. వైసీపీ నేతల మాటలు నమ్మి మరోసారి మోసపోకుండా జాగ్రత్తపడాలి. రాష్ట్రానికి స్వర్ణయుగం రావాలంటే రా.. కదలి రా.. ఇప్పటికైనా చైతన్యం రాకుంటే రాష్ట్రం అంధకారమే. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## పోలీసులా.. జగన్ కిరాయి సైనికులా?

టీడీపీ కార్యకర్తను నగ్నంగా తిప్పి హింసించటంపై లోకేష్ మండిపాటు

2

## బిల్కిస్ బానో నిందితుల రెమిషన్‌ను కొట్టేసిన సుప్రీం కోర్ట్

16



## నేడు ఈసీ బృందంతో చంద్రబాబు, పవన్ భేటీ

- ఓటర్ల జాబితాలో అక్రమాలపై ఫిర్యాదు
- మధ్యాహ్నం అల్లగడ్డలో రా.. కదలిరా సభకు బాబు హాజరు
- రేపు బొబ్బిలి, తునిలో సభలు

4

# ఓటమి ముంగిట జగన్ మూకల రోత చేష్టలు

### చంద్రబాబును తిట్టడానికి స్వంత ఎమ్మెల్యేలే తిరస్కరించడంతో సాక్షిలో తప్పుడు రాతలు

### ఉచ్చనీచాలు మరిచి మాట్లాడుతున్న ఆంబోతు మంత్రి

అమరావతి, చైతన్యరథం: త్వరలో రానున్న ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజల మనోవాంఛ సుస్పష్టం అవుతుండడంతో ముఖ్యమంత్రి జగన్ మైండ్ బ్లాక్ అయ్యింది. టిక్కెట్ ఇవ్వడానికి చంద్రబాబు, లోకేష్, పవన్‌లను తిట్టడడం ప్రధాన అర్హతగా జగన్ నిర్ణయించినా అందుకు పలువురు అస్మదీయులు ససేమీరా అనడంతో జగన్ బృందం వికృత చేష్టలకు దిగజారారు. టీడీపీ సభలకు వెల్లువెత్తుతున్న ప్రజా సమూహాలను చూసిన తర్వాత సైకో సీఎంలో భయం, ఆందోళనతో కూడిన వెర్రి మరింత పెరిగిపోయింది. ఇప్పటి వరకు నాయకుల చేత ప్రతిపక్ష నేత చంద్రబాబును, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను తిట్టించే పని చేశాడు. ఇప్పుడు చాలా మందికి తత్త్వం బోధపడి తాము ఆ పని చేయలేమంటూ వైసీపీ నేతలు చేతులేత్తేశారు. దీంతో తన అవినీతి విషపుత్రిక, అబద్దాల ఫ్యాక్టరీ అయిన కపట సాక్షిలో రోత రాతలు రాయిస్తున్నాడు. రాష్ట్రంలో దుర్మార్గపు ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు రాష్ట్ర ప్రజలందరూ కలిసి రావాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబు రా..కదలిరా పేరుతో సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన మూడు సభలు సూపర్ సక్సెస్ అయ్యాయి. సభలకు ప్రజలు వెల్లువలా తరలివచ్చారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేది టీడీపీనేని విశ్వాసాన్ని ప్రజలందరూ వెలిబుచ్చుతున్నారు. దీన్ని చూసి తట్టుకోలేని జగన్‌రెడ్డి తన అవినీతి పుత్రిక సాక్షిలో రా కదలిరా సభలకు జనాలే లేరని రోత రాతలు రాయించాడు.

- మిగతా 2లో..

# జగన్ వల్ల పాడుబడి..!



- వైకాపా సర్కారు పాపాలు.. స్కూలు పిల్లల పాలిట శాపాలు
- స్కూళ్లలో గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలు
- విద్యార్థి దశలోనే పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం

వైసీపీ సర్కారు పాపాలు... స్కూలు విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందన్నారు. స్కూళ్లలోకి గంజాయి, మద్యం ప్రవేశించి, అసాంఘిక కార్య కలాపాలకు నిలయంగా మారాయని ఆరోపించారు.

- వివరాలు 2లో..

### ప్రజలారా కలిసి రండి.. మహమ్మారిపై యుద్ధం చేద్దామని యువనేత లోకేష్ పిలుపు

## తీరం జగన్ రెడ్డిదే.. చెరువులు, రిజర్వాయర్లు ఆయన ముఠావే

3

## సిక్కోలు ప్రజలను నిలువునా ముంచినా జగన్

- 4.9 ఏళ్లలో శ్రీకాకుళం జిల్లా ప్రజలకు మొండిచేయి
- వంశధార, నేరడి ప్రాజెక్టుల పూర్తిచేస్తానన్న హామీ ఏమైంది?

జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 9

3

## తెదేపా సభలు, సూపర్ 6తో వైసీపీలో కలవరం

దిక్కుతోచని స్థితిలో జగన్‌రెడ్డి, మంత్రుల పిచ్చిప్రేలాపనలు: కొల్లు



4

# అవినీతి కొట్టు తెరిచారు!

## వందల కోట్లు దోచేశారు!!

- అవధుల్లేని మంత్రి సత్యనారాయణ దోపిడీ
- యథేచ్ఛగా ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జా
- మద్యం మాఫియా మొత్తం మంత్రి కనుసన్నల్లోనే
- ప్రతి పనికీ ఒక రేటు - గనులను మింగిన ఘనుడు
- టీడీఆర్ బాండ్లలోనూ చిలక్కొట్టుడు
- మంత్రి దోపిడీ రూ. 800 కోట్లపైనే



6

జగన్ విలాసాల ఖర్చుతో

## అందోళనకారుల డిమాండ్లు తీర్చవచ్చు

- పట్టాభి

5



చైతన్యరథం

# జగన్ వల్ల పాడుబడి..!

అమరావతి: వైసీపీ సర్కారు పాపాలు... స్కూలు విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందన్నారు. స్కూళ్లలోకి గంజాయి, మద్యం ప్రవేశించి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో గుడిలోకి, బడిలోకి గంజాయి వచ్చేసిందని, కొందరు విద్యార్థులు మద్యం మత్తులోనే బడికి వస్తున్నారని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు.

చిత్తూరు జిల్లాలో స్కూలుకి వెళ్లిన ఒక అమ్మాయిని వైకాపా ముఠా గంజాయికి బానిసని చేసింది. గంజాయికి బానిసగా మారిన ఆ బాలికపై లైంగిక దాడులకి పాల్పడ్డారు. తన కంటిపాపని రక్షించుకోలేక ఆ బాలిక తల్లి అనుభవించిన నరకం నా కళ్ల ముందు ఇంకా కదలాడుతోంది. ఆ అమ్మాయిని డీ అడిక్షన్ సెంటర్‌కి పంపాం. వైకాపా పాలనలో బడిలోకి, గుడిలోకి గంజాయి వచ్చేసింది. విద్యార్థులు మద్యం మత్తులో బడి కొస్తున్నారు. నియంత్రిం చాల్సిన సర్కారే ప్రోత్సహిస్తోందని చాలా సంఘటనలు నిరూపిస్తున్నాయి. సీఎం జగన్ ఇంటి ఎదురుగా గంజాయికి బానిసైన పిల్లాడి తల్లి ఆవేదన వ్యక్తంచేస్తే, ఆమెని పోలీసులు బెదిరించి నోరు మూయించారు. జగన్ ఇంటికి సమీపంలో డ్రగ్స్ మత్తులో గ్యాంగ్ రేప్ జరిగితే ఏళ్లు గడిచినా నేటికీ నిందితుడిని పట్టుకోలేదు. సీఎం ఇంటికి దగ్గరలో మద్యం మత్తులో ఒక అంధురాలిని ఉన్మాది హత్యచేస్తే చర్యల్లేవు. విచ్చలవిడి గంజాయి, డ్రగ్స్, మద్యం విషాదాలు చూసి ఆవేదనతో కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని కోరాను, లేఖలు రాశాను. డ్రగ్స్ కట్టడి చేయాల్సిన సర్కారు కనీస చర్యలు తీసుకోలేదు కానీ, నాపై మాటల దాడి, టీడీపీ కార్యాలయంపై దాడులకి పాల్పడింది. పిల్లలు,యువత బంగారు భవిష్యత్తు నాశనం కావడం చూసి ఆందోళనతో ప్రధానికి లేఖ రాశాను. కేంద్రానికి వినతులు పంపాను. గవర్నర్‌ని కలిసి వివరించాను. గంజాయి,డ్రగ్స్, మహమ్మారికి దూరంగా ఉండాలని, గంజాయి వద్దు బ్రో అంటూ పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలు నిర్వహించాను. గంజాయి,మద్యం, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల నుంచి పిల్లల్ని కాపాడే వరకూ పోరాడుతూనే ఉంటాను. చంద్రగిరిలో 9వ తరగతి అమ్మాయి గంజాయికి బానిసైంది. చోడవరంలో ఏడవతరగతి విద్యార్థులు స్కూలులో మద్యం తాగుతుండగా, వీడియో తీసిన వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. జగన్ వల్ల బడి పాడుబడింది. పిల్లలు, యువత బంగారు భవిష్యత్తు నాశనానికి కారణమైన దండుపాళ్యం వైకాపా సర్కారుకి ఎన్నికల్లో బుద్ధి చెప్పండి. ఈ మహమ్మారిపై ప్రతి పక్షంగా ఉంటూనే రాజీలేని పోరాటం సాగిస్తున్నాం. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక గంజాయి, డ్రగ్స్, ప్రమాదకర మద్యంపై ఉక్కుపాదం మోపుతాం. ప్రజలారా గంజాయి/డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం మనమంతా కలిసి యుద్ధం చేద్దాం రండి. మన పిల్లల్ని, మన రాష్ట్రాన్ని కాపాడుకుందామని లోకేష్ పిలుపు ఇచ్చారు.



ఈ మేరకు ఒక వీడియో సందేశాన్ని లోకేష్ విడుదల చేశారు.

# ఓటమి ముగింట జగన్ మూకల రోత చేష్టలు

(మొదటి పేజీ తరువాయి)

తన సాక్షి టీవీలో ఖాళీ కుర్చీలంటూ సభ ప్రారంభానికి చాలా సమయం ముందు సభ నిర్వహణకు ఏర్పాటు చేసిన కుర్చీలను చూపించి తన దివాళాకోరుతనాన్ని చాటుకున్నాడు. రా..కదలి రా మొదటి సభ ప్రకాశం జిల్లా కనిగిరిలో జరగగా జనం ఉప్పెనా తరలివచ్చారు. ఆ తర్వాత కృష్ణా జిల్లా తిరువూరులో, పశ్చిమగోదావరి జిల్లా ఆచంట లో జరిగిన సభలకు కూడా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఒకవైపున రోడ్లపైన ట్రాఫిక్ జామ్ అయి అంబులెన్స్‌లు వెళ్లడమే కష్టమయిందని అదే కపట సాక్షి రాస్తుంది. మళ్లీ జనమే రాలేదని రాస్తుంది. అంబులెన్స్‌కు టీడీపీ కార్యకర్తలు దారి వ్వలేదని అబద్దపు వార్తలూ రాసింది. కానీ క్రమ శిక్షన కల్గిన టీడీపీ కార్యకర్తలు ఎక్కడ ఏ మీటింగ్ కు హాజరైనా సామాన్య ప్రయాణీకులకు గానీ ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఎప్పుడూ ఇబ్బంది కల్గించింది లేదు. నాయకులు, కార్యకర్తలే స్వీయ క్రమశిక్షణతో దారి ఇచ్చిన సందర్భాలను మీడియా కూడా వార్తలుగా ప్రచురించింది.

### ఆంబోతు మంత్రి అంబటి నీచ వ్యాఖ్యలు

అంబటి రాంబాబును మంత్రిగా కన్నా కాంబాబుగానే రాష్ట్ర ప్రజలందరూ అధికంగా గుర్తిస్తారు. అయన పేరు చెబితే చాలు సంజన అనే అమ్మాయితో ఈ అంబోతు జరిపిన సరస సంభాషణలే ప్రజలకు గుర్తుకువస్తాయి. అచ్చోసిన అంబోతులా వ్యవహరించడమే కాక అందరీపైనా నోరుపారుసుకునే ఈ మంత్రి సభ్యసంస్కారాలు, ఉచ్చనీచాలను విస్మరించి చంద్రబాబుపైన వ్యక్తిగత విమర్శలకు దిగజారి జగన్ శిబిరంలో నెలకొన్న నైరాశ్యానికి అద్దం పట్టాడు. తన నియోజకవర్గంలో మైన్లపైన పడి అక్రమంగా మేక్కేసి అంబోతులా బలిశాడంటూ ఆయన స్వంత పార్టీ నేతలే హైకోర్టు వరకు వెళ్లి కేసు పెట్టించారు. తన నియోజకవర్గంలో డ్రైనేజీలో పడి చనిపోయిన వ్యక్తికి ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహారంలో సగం కావాలంటూ వారిని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ల తాగించాడు. ఇప్పడు సంక్రాంతి లక్కీడీప్ అంటూ ఫించన్‌దారుల నుండి తలా వంద వసూలు చేస్తూ పెద్ద అవినీతి స్కీమ్‌కు తెరలేపాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ రాంబాబు..ఛీ..ఛీ కాంబాబు అలియాస్ అంబోతు లీలలు అన్నీ ఇన్నీ కాదు. మరలా చంద్రబాబుపై ఈ కాంబాబు మంత్రి చేసిన వ్యాఖ్యలను అశేష ప్రజానీకం తీవ్రంగా నిరసిస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిపైన అవాకు లు, చెవాకులు పేలుతుంటాడు. నవ్విపోనీ...నా కేంటి సిగ్గు అన్నట్లుగా ఆయన, ఈయన నాయకుడు సైకో సిఎం వ్యవహరిస్తున్నారు.

### లోకేష్‌పైనా పిచ్చి రాతలు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీ విధాన పరమైన నిర్ణయాల రూపకల్పనలో కీలక నేత. పార్టీని ముందుండి నడిపించడంలో తన తండ్రి చంద్రబాబు అడుగుజాడల్లో అంతటి సమర్ధతను అందకుంటూ దినాదినాభివృద్ధి చెందిన నాయకుడు. పార్టీలో సీనియర్లంటే లోకేష్ ఎనలేని గౌరవం. అంతే స్థాయిలో పార్టీలో సీనియర్లందరికీ లోకేష్ అంటే ఎనలేని అభిమానం. చంద్రబాబు అరెస్టయి 52 రోజులు పాటు జైల్లో ఉన్నప్పుడు సీనియర్లందరితో సమన్వయం చేసుకుంటూ వినూత్న కార్యక్రమాలను రూపొందించి పార్టీని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. అటువంటి యువ నాయకుడిపై జగన్ మానపుత్రిక సాక్షి పిచ్చి రాతలు రాస్తోంది. వాస్తవానికి లోకేష్ గ్రాఫ్ యువగళం తర్వాత అమాంతంగా పెరిగిపోయింది. సిఎం జగన్ సభలు వెలవెల పోతే లోకేష్ పాయయాత్రకు ప్రజలు వెల్లువలా కదలివచ్చారు. 226 రోజుల పాటు 3132 కిలో మీటర్లు సాగిన పాదయాత్రకు ప్రజలు అడుగడునా నీరాజనం పట్టారు. లోకేష్‌ను కలిసేందుకు, చూసేందుకు, పలకరించేందుకు రోడ్లపైకి విపరీతంగా జనం రావడంతో చాలా చోట్ల అర్ధరాత్రి వరకు ఆయన పాదయాత్ర కొనసాగింది. విజయవాడలో అయితే రాత్రి తొమిదన్నర గంటలకు ముగియాల్సిన పాదయాత్ర తెల్లవారుజాము దాదాపు 4 గంటల వరకు కొనసాగింది. లోకేష్ వెంట ఉప్పెనలా జనం ఎలా నడిచారో ప్రకాశం బ్యారేజ్ విజువల్స్ తెలుపుతాయి. అలాగే నెల్లూరు పట్టణంలో జరిగిన బహిరంగ సభ జన సంద్రంలా ఎలా మారిందో అందరూ చూశారు. లోకేష్ నడుస్తుంటే అటు రాయలసీమలో, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో అయన వెంట జనం ఎంత పెద్ద సంఖ్యలో వచ్చింది విజువల్స్, ఫోటోలే సాక్ష్యం చెబుతాయి. కానీ అవినీతి విషపుత్రిక సాక్షికి మాత్రం ఇవి కనిపించలేదు. సైకో సీఎంలో ఉన్న నైరాశ్యం మాత్రమే దాని రోత రాతల్లో కనిపించింది. లోకేష్ పాదయాత్ర చేసినన్నీ రోజులూ ఆయనతో ఆయా ప్రాంతాల్లో ఉన్న సీనియర్ నేతలంతా కలిసి నడిచారు. లోకేష్ పాదయాత్ర తమ నియోజకరవర్గంలోని కేడర్‌లో ఉత్సాహాన్ని నింపిందని, లోకేష్ పర్యటనతో ప్రజలు చైతన్యవంతులయ్యారని, అది రానున్న ఎన్నికల్లో తమకు ఉపయోగపడుతుందని వారంతా బహిరంగంగా ప్రకటించారు. లోకేష్ తన పాదయాత్ర ద్వారా 97 నియోజకవర్గాల్లో కోటిన్నర మంది ప్రజలను ప్రత్యక్షంగా కలిశారు. ఆయన పాదయాత్ర చేసిన 226 రోజులు పాటు ప్రతి రోజూ రెండు నుండి రెండున్నర వేల మంది దాకా ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. సెల్ఫీల కోసం తెల్లవారుజామునే క్యూలు కట్టారు. ఇదంతా చూసిన సైకో సీఎంలో ఆందోళన, భయం,కుళ్లు, ఈర్ష్యా ద్వేషాలు చేలరేగాయి. తన పేటీయం బ్యాచ్‌తో లోకేష్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలని ఎంతోగానో శ్రమించానా అదంతా మట్టిపాలు అయ్యిందనే నైరాశ్యంలోకి సైకో సిఎం వెళ్లిపోయాడు. అందుకే లోకేష్ పైనా పిచ్చిరాతుల రాయిస్తున్నాడు. కానీ ప్రజలు అంత మూర్ఖులు కాదు..!

### ప్రజా తిరస్కారానికి సాక్ష్యాలు

ఇదే సమయంలో ఈ కాలంలో సిఎం జగన్‌రెడ్డి, వైసీపీ పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా ఘోరంగా విఫలమయ్యాయి. గడప గడపకు కార్యక్రమంలో వైసీపీ నేతనలు ప్రజలు పెద్ద ఎత్తున నిలదీశారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం సీఎం సభలు జనం లేక వెలవెల పోయాయి. నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమానికి స్పందనే లేక ఘోరంగా విఫలమయ్యింది. సామాజిక సాధికారిక బస్సు యాత్రలపై సామాన్యులు లెవ్వరూ చూడలేదు. ఈ సభల్లో అంతటా ఖాళీకుర్చీలే దర్శనమిచ్చాయి. మరోవైపు టీడీపీ సభలు ఎక్కడ జరిగినా జనం తండోపతండాలుగా వచ్చారు. ఇది చూసి ఓర్వలేని జగన్ తన చేతిలో ఉన్న ప్రచార సాధనాలు, నీతి బాహ్యమైన తన నేతల చేత రోత చేష్టలు చేస్తున్నాడు. అయితే ప్రజలంతా దీన్ని గమనిస్తున్నారు.

## పోలీసులా.. జగన్ కిరాయి సైనికులా?

### టీడీపీ కార్యకర్తను నగ్నంగా తిప్పి, హింసించటంపై లోకేష్ మండిపాటు

అమరావతి: వైకాపా పెద్దల ఆదేశాలతో కొందరు పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. రాక్షస రాజులు కూడా సైకో జగన్‌లాంటి దుర్మార్గచర్యలకు పాల్పడలేదని ఒక ప్రకటనలో లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం చీకలగురిలో వైకాపా జెండాని కాల్చేశారనే ఆరోపణలపై టీడీపీ కార్యకర్త, బీసీ బోయ సామాజిక వర్గానికి చెందిన చంద్రమోహన్‌ని అరెస్టు చేసిన పోలీసులు, కొడుతూ నగ్నంగా నడిపించిన ఘోరం చూశాక నా గుండె చెదిరిపోయింది. సభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరించిన మీరు ప్రజాధనం జీతంగా తీసుకువే పోలీసులా? ఫ్యాక్షనిస్టు జగన్ కిరాయి సైన్యమా అని లోకేష్ ప్రశ్నించారు. ఒక కరడుగట్టిన నేరగాడు పెట్టిన పార్టీ జెండా అంత పవిత్రమైనదా! జాతీయ జెండా పెడతా మనడం నేరమా? మా టీడీపీ సైనికుడు చంద్రమోహన్ నగ్నంగా ఊరేగించారు, పక్కటెముకలు విరగ్గొట్టారు. మీరు చేసిన నరరూప రాక్షస చర్యలకు చట్టబద్ధమైన శిక్ష అనుభవించేందుకు సిద్ధంగా ఉండండని లోకేష్ హెచ్చరించారు. టీడీపీ కార్యకర్త చంద్రమోహన్‌ని పోలీసులు హింసిస్తున్న వీడియోను లోకేష్ విడుదల చేశారు.

## అంగన్వాడీల ఆందోళనతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

- ఆచంట సునీత

అమరావతి: శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం జగన్‌రెడ్డి అరాచకపాలనకు పరాకాష్ఠ అని తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. ఎస్మా ప్రయోగించాల్సినంత తప్పు అంగన్వాడీలు ఏం చేశారు జగన్‌రెడ్డీ అని ఒక ప్రకటనలో సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతం పెంచమని అడగటం నేరమా? తెలంగాణ కంటే వెయ్యి రూపాయిలు ఎక్కువే ఇస్తానని ప్రగల్భాలు పలికింది నువ్వే కదా? నువ్వు ఇచ్చిన మాట నీకు గుర్తు చేస్తే అంత ఆక్రోశమా? నీ ఇష్టానుసారమే అంతా నడవాలంటే ఎలా? ఇదేమైనా రాచరికం అనుకుంటున్నావా? ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయిలు పెంచి అంగన్వాడీల జీవితాలను ఉద్ధరించినట్టు జగన్‌రెడ్డి మాట్లాడ్డం సిగ్గుచేటు. పైగా సమ్మె కాలానికి వేతనంలో రూ.3,450 కోత విధించడం దుర్మార్గం. జగన్‌రెడ్డి నియంత పోకడలకు అంగన్వాడీలేం బెదరరు. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మేము ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాము. జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పలుకుదాం. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను చంద్రబాబు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

సంపాదకీయం

చైతన్యరథం

# ఏపీలో న్యాయంగా, నిష్పక్ష పాతంగా ఎన్నికలు జరిగేనా?

[illegible]

**ఆర్టికల్ 243 ప్రకారం ఈసీకి అసాధారణ అధికారాలు ఉన్నా ఉదాసీనంగా వ్యవహరిస్తుంది**

[illegible]

**రాష్ట్రంలో జగన్ ఫ్యాక్షన్ నిజం ఇరుసు పాదాలకింద ప్రజాస్వామ్యం**

[illegible]

# జగన్ పాలనలో రైతుకు ఉరి.. ఇరిగేషన్ బలి..?

- చీకటిలో యువత భవిత
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

[illegible]



[illegible]

# సైకో ప్రభుత్వంలో ఎందుకు పనికిరాని డిగ్రీ సర్టిఫికెట్లు



- పట్టీ పొట్లాలు కట్టుకోవడానికే మాత్రమే పనికొస్తున్నాయి
- తిరుపతిలో తెలుగుయువత, టీఎన్.ఎస్.ఎఫ్ నేతల ఆధ్వర్యంలో వినూత్న నిరసన
- సంఘీభావం తెలిపిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

[illegible]



## పులివర్తి నాని నిరాహార దీక్ష భగ్నం

వైసీపీ భారీగా దొంగ ఓట్లను చేర్పిస్తుందని పులివర్తి నాని ఆందోళన

[illegible]

## నల్లచట్టాలు చీకటి జీవోలతో ప్రజల ఆస్తి హక్కులను కాలరాస్తున్న వైసీపీ

- తిరుపతిలో లాయర్ల రిలే నిరాహార దీక్షకు టీడీపీ మద్దతు



[illegible]

# ధర్మవరం నడిబొడ్డు నుంచి చెబుతున్నా...

# చేనేత బ్రతికితేనే.. ధర్మవరం బ్రతుకుతుంది



- మహిళల కోసం గార్మెంట్స్ పరిశ్రమలను తీసుకొస్తాను
- పాదయాత్ర ముగింపు సందర్భంగా పరిటాల శ్రీరామ్ హామీలు
- ఐదు రోజుల పాదయాత్రలో పరిటాల శ్రీరామ్ కు అనూహ్య స్పందన

ధర్మవరం (చైతన్యరథం): [illegible]

# రైతులను నట్టేట ముంచిన వైసీపీ ప్రభుత్వం



- ఉపయోగంలేని రైతు భరోసా కేంద్రాలు ఎందుకు?
- యువతను నట్టేట ముంచిన వైసీపీ ప్రభుత్వం
- వర్షాభావ పరిస్థితుల్లో రైతుకు చేయూతనివ్వని జగన్ ప్రభుత్వం
- టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట (చైతన్యరథం): [illegible]

# రైతాంగాన్ని నట్టేట ముంచిన జగన్ రెడ్డి..

- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



పల్నాడు (చైతన్యరథం): రాష్ట్రంలో రైతాంగాన్ని నట్టేట ముంచి రైతుల ఆత్మహత్యలకు కారణమైన [illegible]

[illegible]

## చంద్రబాబునాయుడి గురించి
# మాట్లాడే స్థాయి అవినాష్‌కు లేదు

- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్





విజయవాడ తూర్పు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గురించి మాట్లాడే అర్హత వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్‌కు లేదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. [illegible]

## కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో
# నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు, మహిళా టోర్నీలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



[illegible]

# నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- తెలుగుయువత ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



గుంటూరు (చైతన్యరథం): గత ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుద్యోగులకు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని గుంటూరు జిల్లా తెలుగుయువత నేతలు డిమాండ్ చేశారు. [illegible]

## ప్రజాహారతుల మధ్య సాగుతున్న ప్రజా దీవెన యాత్ర

- టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికీ త్రాగునీరు
- పట్టణంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- బొల్లినేని వెంకట రామారావు

ఉదయగిరి (చైతన్యరథం): [illegible]



## మెగా డీఎస్సీ నిర్వహించాలి...

# ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

- ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- ఏపీ యువజన విద్యార్థి సంఘాల డిమాండ్

విజయవాడ (చైతన్యరథం): [illegible] 50,667 [illegible]



## పేద మహిళలకు 1000 ప్రెజర్ కుక్కర్లు అందచేసిన మన్నవ మోహనకృష్ణ

- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ భారీ వితరణ
- మధ్యతరగతి ప్రజల్ని పేదరికంలోకి నెట్టిన జగన్ రెడ్డి పరిపాలన
- రాష్ట్ర ప్రభుత్వంపై టీడీపీ నేత మన్నవ ఆగ్రహం



గుంటూరు (చైతన్యరథం): [illegible] 1,000 [illegible] రూ.10 [illegible] రూ.100 [illegible]

## జగన్ కు తెలిసింది అరాచకం... దోపిడీ.. విధ్వంసమే..!

- ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు

ఏలూరు (చైతన్యరథం): [illegible]



## కౌలు రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండో స్థానం

- జగన్ పాలనలో రైతుకు ఉరి ఇరిగేషన్ బలి
- చీకట్లో రాష్ట్ర యువత భవిష్యత్తు
- సంక్షేమం కాదు... సంక్షోభంలో రాష్ట్రం
- మూడు నెలల్లో ప్రజా రాజధాని నిర్మాణం
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెస్ ఏలూరి

బాపట్ల (చైతన్యరథం): [illegible]



ఇరిగేషన్ బలి:- [illegible]

జగన్ రికార్డ్... [illegible]

ఇరిగేషన్ [illegible]

సంక్షేమం కాదు... సంక్షోభం:- [illegible] 100 [illegible]

విజన్... : [illegible]

# రైతుల పాలిట శాపం జగన్మోహన్ రెడ్డి

- అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీ
- కొత్తపేటలో ప్రకృతి వనరులు దోచుకుంటున్న జగ్గిరెడ్డి
- కనీస సౌకర్యాల లేమితో కొత్తపేట ప్రజానీకం
- దిక్కుతోచని స్థితిలో రాష్ట్ర యువత : బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): జగన్ రైతుల పాలిట శాపంగా మారారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్టీ పేరులో రైతు అని పెట్టుకుంటే రైతులకు ఒరిగేది ఏమీ లేదని రైతుల ఇబ్బందులను తీర్చి ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి అన్ని రకాలుగా ఆదుకుంటేనే రైతులు బాగుంటారని అన్నారు. అవినీతి అంశతో పుట్టినట్టుగా రాష్ట్రంలో జగన్, కొత్తపేట నియోజకవర్గంలో జగ్గిరెడ్డి దోచుకుతింటున్నారని హేళన చేశారు. ప్రకృతి వనరులను అడ్డంగా దోచుకుతినడంలో జగ్గిరెడ్డి సిద్ధహస్తుడని ఆరోపించారు. కొత్తపేట నియోజకవర్గంలో అనుమతులు లేకపోయినా ఇసుక త్రవ్వకాలు,మట్టి తవ్వకాలతో కోట్ల సొమ్ము తింటూ భూములను గుల్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకు తినడంలో ముందున్న వైసీపీ నాయకులు కొత్తపేట నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలను తీర్చలేని పరిస్థితులు వున్నాయని ఆరోపించారు. రానున్న కాలంలో వైసీపి కనుమరుగయ్యే పరిస్థితి వుందని,తన ఎమ్మెల్యేలనే జగన్ నమ్మడం లేదని, ప్రజలేమో జగన్మోహన్ రెడ్డిని నమ్మడం లేదని అన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇమ్మంటే వాలంటీర్ పోస్టులు,మటన్ మార్టులు ఇచ్చారని అన్నారు.సంక్షేమం లేదు గాని జగన్ సంక్షోభం సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలోని ఇచ్చిన అన్నా క్యాంటీన్లు, పండుగ కానుకలు గాని ,పెళ్లి కానుకలు గాని, చంద్రన్న భీమా, బెస్ట్ అవెలబుల్ స్కూల్స్ వంటి పేద ప్రజలకు అందుబాటులో వుండే పథకాలు రద్దు చేశారని వివరించారు. పబ్లిసిటీ పిచ్చి, రంగుల పిచ్చి తప్పితే అభివృద్ధి చేసిందేమి లేదని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధికి రంగులు వేసి తన బిడ్డగా చెప్పుకునే పరిస్థితిలో జగన్ వున్నారని ఎద్దేవా చేశారు. వారసత్వ భూముల సర్వే రాళ్లకు సైతం తన బొమ్మలు వేసుకునే జగన్ పిచ్చి పరాకాష్టకు చేరి రైతుల పాస్ పుస్తకాలపై కూడా బొమ్మలు వేసుకున్నారని అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని, తన మాయ మాటలతో కొత్తపేట ప్రజానికాన్ని మోసం చేసిన జగ్గిరెడ్డిని ప్రజలు నమ్మే రోజులు పోయాయని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, కాసా సాగర్, సాధనాల శ్రీను, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విధ్వంసాలతో మొదలైన పాలన...
## అరాచకాలతో ముగుస్తుంది

- టీడీపీ నేత ఎం.ఎస్ బేగ్



విజయవాడ (చైతన్యరథం): విధ్వంసాలతో మొదలైన పాలన.. అరాచకాలతో ముగుస్తుందని, నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడం, దాచుకోవడం, అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజావేదికతో మొదలైన జగన్‌రెడ్డి పరిపాలన నయవంచన, మోసాలతో ముగుస్తోందని విజయవాడ టీడీపీ నేత ఎం.ఎస్ బేగ్ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభించకపోవడంతో ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని అన్నారు. చదువుకున్న యువత పెడదారి పడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి బానిసలౌతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన దిశ యాప్ ఎందుకు పనికిరాకుండాపోయిందని నిత్యం మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యచారాలు పెరిపోతున్నాయని, మద్యం నిషేదం చేస్తానని హామీ ఇచ్చి జగన్ రెడ్డి... అధికారంలోకి వచ్చాక కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని దుయ్యబట్టారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాని దోచుకుంటున్నారని, రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఒకవైపు పన్నుల మోత... మరోవైపు ధరల బాదుడుతో సామాన్యుడు నలిగిపోతున్నారని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన అన్నక్యాంటీన్, పెళ్లికానుకలు, చంద్రన్న బీమా, ఆదరణ పథకం వంటి సుమార్ 100కుపైగా పథకాలు రద్దు చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. గత ఎన్నికల్లో గెలుపొందేందుకు ఇచ్చిన హామీలను సైతం జగన్ రెడ్డి తుంగలో తొక్కాడని, మాయ మాటలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. జగన్ పని అయిపోయిందని, తల్లి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రాన్ని ఏం చేస్తారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని, అభివృద్ధి కారకుడు చంద్రబాబును గెలిపించాలని టీడీపీ నేత ఎం.ఎస్ బేగ్ కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం): జీతాలు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు కందుకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం జరుగుతున్న ధర్నా కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లోనూ.. చంద్రబాబు నాయుడు జీతాలు పెంచారని గుర్తు చేశారు. కానీ అనేక ఆశలు చూపి, వారి చేత ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వర్గాల ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు. తెలంగాణలో కంటే అదనంగా జీతాలు పెంచు తానని జగన్మోహన్ రెడ్డి మాటఇచ్చి మడమతిప్పారని నాగేశ్వరావు అన్నారు. ఉద్యోగులకు తమ సమస్యలు చెప్పుకునే హక్కు ఉంటుందని, కానీ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికుల ధర్నా పై ఉక్కుపాదం మోపి రకరకాలుగా బెదిరించడం దుర్మార్గమని నాగేశ్వరరావు అన్నారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తారని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బ వరపు మాల్యాద్రి, చుండూరి శీను, సవిడిపోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, ఫిరోజ్, పిడికిటి రఘు, జియావుద్దీన్, షేక్ కరీముల్లా, షేక్ షరీఫ్, గుమ్మ శివ, మచ్చా మనోహర్, అత్తింటి శివకృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకంతో
# ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతం సస్యశ్యామలం

- రా.. కదలిరా.. సభలో చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"



కృష్ణాజిల్లా (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు కాబడిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ ఏపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో జరిగిన రా.. కదలిరా.. సభావేదిక వద్ద చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రాబోయే తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో త్వరగా పూర్తి చేసి ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతానికి గోదావరి జలాలను అందించాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నేతృత్వంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ లు బొర్రా అశోక్ కుమార్ (మైలవరం),దొండపాటి భాస్కరరావు (నందిగామ),జంగా చెంచు రెడ్డి (తిరువూరు),తుమ్మల లక్ష్మణ రావు(నూజీవీడు)తదితరులు చంద్రబాబుకు పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇదే విషయమై విజయవాడలోని రాష్ట్ర సాగు నీటి సంఘాల సమాఖ్య కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ 2017 లోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో రాష్ట్రం విడిపోయిన తరువాత నాగార్జున సాగర్ ఎడమ కాలువ మూడవ జోన్‌కు సాగర్ జలాలు పూర్తిగా అందక పోవటంతో దానికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతానికి తీసుకు రావడానికి రూ.4,909 కోట్లు మంజూరు చేయటమే కాకుండా 2019 నాటికి రూ.3,450 కోట్లు ఖర్చు చేసి సుమారు 70 శాతం పూర్తి చేయటం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కక్షపూరితముగా వ్యవహరించి నాబార్డ్ నిధులు తెస్తాము అని ఉత్తుత్తి కబుర్లు చెబుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో తూతూ మంత్రంగా కేవలం రూ.650 కోట్లు మాత్రమే ప్రాజెక్ట్ కు ఖర్చు చేసి సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వలన ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ నిలిచిపోవడంతో ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు,మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు దేవభక్తుని సీతారాం ప్రసాద్,సుంకర కృష్ణమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సమస్యలపై పోరాటమే లక్ష్యంగా జయహో బీసీ..

- ప్రచార రథాలు ప్రారంభించిన గుంటూరు జిల్లా టీడీపీ నేతలు



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో బీసీ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటమే లక్ష్యంగా జయహో బీసీ కార్యక్రమం నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో భాగంగా సోమవారం గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పశ్చిమ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, ప్రత్తిపాడు ఇన్‌ఛార్జ్ బూర్ల రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ బీసీ నాయకులు నిమ్మల శేషయ్య ఆధ్వర్యంలో బీసీ ప్రచార రథాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్లెల ఈశ్వరరావు, మద్దిరాల గంగాధర్, కంచర్ల శివరామయ్య, ఉప్పుటూరి పేరయ్య, అదక శ్రీనివాసరావు, మాదల చిన్న కొండలరావు, వంగర ఏడుకొండలు, కంచర్ల శ్రీనివాసరావు, మారాసు మురళీకృష్ణ, నీలాల కృష్ణారావు, దానబోయిన సుందర యాదవ్, బొంతల సాయి బాబు, మారం కిషోర్,దూళిపాళ్ల యేసుబాబు, దేవేళ్ళ మల్లికార్జునరావు, గట్టి శ్రీనివాసరావు, ఇంకొల్లు భగత్, బేళ్ళ వెంకటేశ్వర్లు, తుమ్మేటి మురళి, గొడుగు శంకర్, జంపని నాగేశ్వరరావు, ఈగ వీరయ్య, ఏ. సదాశివరావు, సూరే శ్రీనివాసరావు, ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మేలు చేసే విధంగా చంద్రబాబు మేనిఫెస్టో : షేక్ సుభాన్



పి. గన్నవరం (చైతన్యరథం): పేద ప్రజలకు మేలు చేసే విధంగా టీడీపీ అధినేత చంద్రబాబు టిడిపి ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు షేక్ సుభాన్ అన్నారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం మండలంలోని ఊడిమూడి గ్రామంలో టీడీపీ నాయకులు నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని టిడిపి అధినేత చంద్రబాబు రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు.

## ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్‌కి కొంచెం కూడా పని చేయదు: కీరవాణి



నాగార్జున అక్కినేని నటిస్తున్న 'నా సామిరంగ' సినిమా జనవరి14న సంక్రాంతికి విడుదలవుతోంది. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి స్వరపరిచిన పాటలు అలరిస్తున్నాయి. శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు.

నేను మొదటి నుంచి సెలక్టివ్ గానే చేస్తున్నాను. దీనిని అందరూ అంగీకరిస్తారు. ఒక సినిమాకి హైప్ అనేది రిలీజ్ అయ్యే పాటల ద్వారా వస్తుంది. ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్ కి కొంచెం కూడా పని చేయదని భావిస్తాను. నా వరకూ బాగా వర్క్ చేయాలి. డైరెక్టర్ బాగా తీయాలి. అది జనాలకి కనెక్ట్ కావాలి. నాగార్జునతో పని చేయడం నాకు అలవాటైన విద్య. మా కాంబినేషన్ ఎప్పుడూ విజయం సాధిస్తూ వచ్చింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది. కొత్త దర్శకుడు బిన్నీ ఈ సినిమాతో పరిచయం అవుతున్నాడు. కొత్త దర్శకులు ఎలాగైనా నిరూపించుకోవాలనే కసితో పని చేస్తారు. అలాంటి కొత్త దర్శకులతో పని చేయడం ఆసక్తిగా వుంటుంది. ప్రెసిడెంటు గారి పెళ్ళాం ఎంతటి ఘన విజయం సాధించిందో 'నా సామిరంగ' కూడా అలాంటి విజయం అందుకుంటుంది. ప్రెసిడెంటు గారి పెళ్ళాం విలేజ్ నేపథ్యం వున్న సినిమా. ఇది కూడా అంతే. అందులో ఎన్ని రకాల వినోదాత్మకమైన అంశాలు ఉంటాయో ఇందులో కూడా అన్నీ వుంటాయి. ఇది మరో 'ప్రెసిడెంటు గారి పెళ్ళాం' అవుతుందని ఆశిస్తున్నాను. 'నా సామిరంగ' నాగార్జునకి యాప్ట్ టైటిల్. తెలుగు సాంప్రదాయం, మన కట్టుబాట్లు, నేటివిటీ, సంక్రాంతి పండగ కళ ఉట్టిపడేలా ఈ చిత్రాన్ని రూపొందించారు. సంగీతం కూడా ఫ్రెష్ గా వుంటుంది.

## 1980 నాటి కాలంలోకి తీసుకెళ్లనున్న కిరణ్ అబ్బవరం!



కిరణ్ అబ్బవరం హీరోగా ఎంట్రీ ఇస్తూనే తన దూకుడు చూపించాడు. పెద్ద పెద్ద బ్యానర్లలో వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లాడు. అయితే వరుస విజయాలను మాత్రం అందుకోలేకపోయాడు. 'వినరో భాగ్యము విష్ణు కథ' సినిమా ఫరవాలేదనిపించుకున్నా, 'నేను మీకు బాగా కావలసినవాడిని' .. 'మీటర్' .. 'రూల్స్ రంజన్' మాత్రం నిరాశపరిచాయి.

డాన్సులలోను .. ఫైట్స్ విషయంలోను కాస్త రాటుదేలిన కిరణ్ అబ్బవరం, తనకంటూ ఒక ప్రత్యేకమైన స్టైల్ ను సెట్ చేసుకునే పనిలోనే ఉన్నాడు. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. ఆ రెండింటిలో ఒకదాని టైటిల్ 'దిల్ రుబా'. ఈ సినిమాతో కరుణ అనే యువకుడు దర్శకుడిగా పరిచయమవుతున్నాడు.

ఇక ఆ తరువాత సినిమాను సందీప్ - సుజీత్ అనే దర్శక ద్వయంతో కలిసి పనిచేస్తున్నాడు. ఈ కథ 1980 నాటి కాలంలో నడుస్తుందట. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం పోస్టుమేన్ గా కనిపించనున్నాడని అంటున్నారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథ ప్రేక్షకులను ఆ కాలంలోకి తీసుకుని వెళుతుందని చెబుతున్నారు. ఈ ఏడాదిలోనే ఈ రెండు సినిమాలు విడుదల కానున్నాయి.

## నేడు గుంటూరులో.. 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ ఈవెంట్




మహేశ్ బాబు, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న 'గుంటూరు కారం' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మంగళవారం గుంటూరులో గ్రాండ్‌గా నిర్వహించాలని చిత్రబృందం నిర్ణయించింది. వాస్తవానికి ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఈ నెల 6న హైదరాబాద్ లో జరపాలని ప్లాన్ చేశారు. అయితే అనుమతులు లభించకపోవడంతో వాయిదా వేశారు.

తాజాగా, ప్రీ రిలీజ్ ఈవెంట్ ను గుంటూరుకు తరలించినట్టు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ వెల్లడించింది. గుంటూరులో నంబూరు క్రాస్ రోడ్స్‌కు సమీపంలో భారత్ పెట్రోల్ బంకు పక్కన గుంటూరు కారం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఈ ఈవెంట్ ప్రారంభం కానుంది.

### - 12న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా

మహేశ్ బాబు, శ్రీలీల, మీనాక్షి చౌదరి తదితరులు నటించిన మాస్ ఎంటర్టయినర్ మూవీ 'గుంటూరు కారం' ఈ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఆదివారం విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ రికార్డుల మోత మోగిస్తోంది. కేవలం 12 గంటల వ్యవధిలోనే రెండున్నర కోట్లకు పైగా వ్యూస్ సాధించింది.

## తప్పుడు వార్తలు రాస్తే వదిలిపెట్టను: దిల్‌రాజు



ప్రతి సంక్రాంతికి ఏదో రకంగా తనపై విమర్శలు చేస్తున్నారని, ఇకపై తన గురించి తప్పుడు వార్తలు రాసే వెబ్‌సైట్లను వదిలిపెట్టబోనని ప్రముఖ నిర్మాత దిల్ రాజు హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అసత్య వార్తలు రాస్తున్న వెబ్‌సైట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో పక్కన ఉంటూనే మనపై రాళ్లు వేస్తారు. ప్రతి సంక్రాంతికి సినిమాలు విడుదలవుతుంటాయి. ఏదో రకంగా నాపై విమర్శలు చేస్తున్నారు. 'హనుమాన్' ప్రీరిలీజ్ ఈవెంట్లో చిరంజీవి మాట్లాడిన మాటలను కొన్ని వెబ్‌సైట్లు వక్రీకరించాయి. వ్యాపారపరంగా వచ్చే విమర్శలను వాళ్లకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఇక ఊరుకునే ప్రసక్తే లేదు. తమిళ సినిమాను నేనే వాయిదా వేశా. హను-మాన్ సినిమా విడుదల చేయాలని నేనే చెప్పా. నైజాంలో 'హనుమాన్, 'గుంటూరు కారం' సినిమాలకు థియేటర్లు ఉన్నాయి. నాగార్జున, వెంకటేశ్ సినిమాలకు స్క్రీన్లు దొరకడం లేదు. తప్పుడు రాతలతో ఏం చేద్దామనుకుంటున్నారు. నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. మీ వెబ్‌సైట్ల వ్యూస్ కోసం నా పేరు వాడితే ఊరుకునేది లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## అఫ్ఘానిస్థాన్‌తో సిరీస్‌కు రాహుల్‌ను ఎంపిక చేయకపోవడానికి కారణమిదేనా?




అఫ్ఘానిస్థాన్‌తో 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు సెలెక్టర్లు ఆదివారం భారత జట్టును ప్రకటించారు. అయితే ఈ జట్టులో అనూహ్యంగా సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్‌కు చోటు దక్కలేదు. ఇటీవల కాలంలో భారత జట్టులో టెస్టులు, వన్డేల్లో రాహుల్ కీలక ఆటగాడిగా మారాడు. మిడిలార్డర్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. ముఖ్యంగా జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అద్భుతంగా ఆడి ఆదుకుంటున్నాడు. దీంతో టీ20 ప్రపంచకప్‌నకు సన్నాహకంగా భావిస్తోన్న అఫ్ఘానిస్థాన్‌తో సిరీస్‌లో రాహుల్‌కు చోటు దక్కుతుందని చాలా మంది భావించారు. కానీ సెలెక్టర్లు మాత్రం రాహుల్‌ను ఎంపిక చేయలేదు. దీంతో ప్రస్తుతం ఇందుకు గల కారణాలేంటనేది ఆసక్తికరంగా మారింది.

పలువురు విశ్లేషకులు చెబుతున్న దాని ప్రకారం.. కేఎల్ రాహుల్ తన టీ20 కెరీర్ మొత్తంలో దాదాపుగా ఓపెనింగ్‌లోనే ఆడాడు. ఐపీఎల్‌లో కూడా రాహుల్ ఎక్కువగా ఓపెనింగ్, టాపార్డర్‌లోనే బ్యాటింగ్ చేశాడు. మిడిలార్డర్‌లో ఎప్పుడూ ఆడలేదు. ఇదే రాహుల్‌కు మైనస్ అయింది. ప్రస్తుతం ఉన్న భారత జట్టులో ఓపెనింగ్‌లో తీవ్ర పోటీ ఉంది. అఫ్ఘానిస్థాన్‌తో సిరీస్‌కు సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేశారు. తుది జట్టులో గిల్, జైస్వాల్‌లో ఒక్కరికే చోటు దక్కనుంది. దీంతో రాహుల్‌ను ఓపెనింగ్‌లో ఎంపిక చేయడానికి అవకాశం లేకుండా పోయింది. అంతేకాకుండా ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్ కూడా ఓపెనింగ్ రేసులోనే ఉన్నారు. ఇక వికెట్ కీపర్‌గా చూసుకున్న సంజూ శాంసన్, జితేష్ శర్మ జట్టులో ఉన్నారు. వీరిద్దరు కాకుండా జట్టులోకి వస్తే ఇషాన్ కిషన్ కూడా ఉంటాడు. వీరికి మిడిలార్డర్‌లో ఆడిన అనుభవం చాలానే ఉంది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేయడంతోపాటు కీపింగ్‌కు కూడా పనికొస్తారనే ఉద్దేశ్యంతో సెలెక్టర్లు శాంసన్, జితేష్ వైపే మొగ్గుచూపారు. దీంతో రాహుల్‌కు ఈ సిరీస్‌లో అవకాశం దక్కలేదని విశ్లేషకులు చెబుతున్నారు. రాహుల్‌కు టీ20 ప్రపంచకప్‌లో కూడా చోటు దక్కకపోవచ్చనే అభిప్రాయాలున్నాయి. అయితే ప్రపంచకప్‌నకు ముందు జరిగే ఐపీఎల్‌లో రాహుల్ సత్తా చాటితే సెలెక్టర్లు అతని వైపు చూసే అవకాశాలున్నాయి. ఈ సీజన్ అంతా రాహుల్ వికెట్ కీపింగ్ చేస్తే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకునేందుకు అతనికి మెరుగైన అవకాశాలుంటాయని చెబుతున్నారు. కాగా తన అంతర్జాతీయ కెరీర్లో 72 టీ20లు ఆడిన రాహుల్ 37 సగటుతో 2,265 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలున్నాయి.

### అఫ్ఘానిస్థాన్‌తో సిరీస్‌కు భారత టీ20 జట్టు

రోహిత్ (కెప్టెన్), గిల్, జైస్వాల్, కోహ్లీ, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్, అవేశ్ ఖాన్, ముకేష్ కుమార్.

## రంజీ ట్రోఫీలో రియాన్ పరాగ్ రికార్డు శతకం



రంజీ ట్రోఫీలో అస్సాం కెప్టెన్ రియాన్ పరాగ్ రికార్డు శతకం సాధించాడు. ఎలైట్ గ్రూప్ బీలో చత్తీస్‌గఢ్ తో రిగిన మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్లో 50 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. మొత్తం 87 బంతులు ఎదుర్కొని 11 ఫోర్లు, 12 సిక్సల సాయంతో 155 పరుగులు చేశాడు. రంజీ ట్రోఫీ చరిత్రలో ఇది సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ, రిషబ్ పంత్ ఝార్ఖండ్‌పై 2016-17 సీజన్లో 48 బంతుల్లోనే సెంచరీ చేసి ఈ జాబితాలో తొలి స్థానంలో ఉన్నాడు.

అయితే పరాగ్ రికార్డ్ శతకం సాధించినప్పటికీ ఈ మ్యాచ్‌లో అస్సాంపై ఛత్తీస్‌గఢ్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఛత్తీస్‌గఢ్ 327 పరుగులకు ఆలౌట్ కాగా.. అస్సాం 159 రన్స్‌కే కుప్పకూలి ఫాలోఆన్ ఆడింది. రెండో ఇన్నింగ్స్లో రియాన్. పరాగ్ మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో 254 పరుగులు చేసి 87 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓపెనర్లు ఏకనాథ్ కెర్కర్ (31), రిషబ్ తివారీ (48) రాణించడంతో ఈ స్వల్ప లక్ష్యాన్ని ఛత్తీస్‌గఢ్ ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా 20 ఓవర్లలో ఛేదించింది.

## యువ షూటర్లు వరుణ్ తోమర్, ఈషా సింగ్‌లకు ఒలింపిక్స్ బెర్తులు ఖరారు



ఇండోనేసియాలోని జకార్తాలో జరుగుతున్న ఆసియా క్వాలిఫయర్స్ లో భారత యువ షూటర్లు వరుణ్ తోమర్, ఈషా సింగ్ బంగారు పతకాలు సాధించారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ లో పురుషుల విభాగంలో వరుణ్, మహిళల విభాగంలో ఈషా మొదటి స్థానంలో నిలిచి ఒలింపిక్స్ బెర్తులను ఖరారు చేసుకున్నారు. ఈ ఏడాది జులై- ఆగస్టులో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత షూటర్ల సంఖ్య వీరిద్దరి అర్హతతో 15కి చేరింది.

20 ఏళ్ల వరుణ్ 239.6 పాయింట్లతో తొలి స్థానంలో నిలవగా.. అర్జున్ సింగ్ చీమా (237.3) రజతం పతకం అందుకోగా.. మంగోలియా షూటర్ ఎంక్తైవాన్ (217.2) కాంస్య పతకాన్ని గెల్చుకున్నాడు. ఈషా సింగ్ 243.1 పాయింట్లతో స్వర్ణం కైవసం చేసుకుంది. పాక్కు చెందిన షూటర్ కిష్మలా తలత్ (236.3) రజతం, భారత్కు చెందిన రిథమ్ సాంగ్వాన్ (214.5) కాంస్య పతకాలు అందుకున్నారు.

10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ విభాగంలో తోమర్ (586), అర్జున్ (579), ఉజ్వల్ మాలిక్ (575) మొత్తం 1,740 పాయింట్లు సాధించి బంగారు పతకం అందుకున్నారు. ఇరాన్ జట్టుకు రజతం, కొరియా బృందానికి కాంస్య పతకాలు దక్కాయి. ఈషా సింగ్, రిథమ్, సురభి రావు బృందం (1,736 పాయింట్లు) కూడా టీమ్ విభాగంలో స్వర్ణం అందుకుంది. మొత్తంగా సోమవారం భారత్ ఆరు పతకాలు సాధించింది.

# బిల్కిస్ బానో నిందితుల రెమిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్ట్

**ఢిల్లీ:** గుజరాత్‌లో బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబ సభ్యుల హత్య కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ ఖైదీలకు రెమిషన్ (శిక్షా కాలం తగ్గింపు) మంజూరు చేస్తూ గుజరాత్ (34) ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ 11 మంది రెండు వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ బీవీ నాగరత్న జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం. సోమవారం తీర్పు వెలువరించింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో జరిగినందున... దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. అంతేగాక, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీంకోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వాస్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలను పొందాడని పేర్కొంది.

2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ అత్యాచార ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఆ సమయంలో ఐదు నెలల గర్భిణీగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు కూడా దీన్ని సమర్థించింది. దోషులు 15ఏళ్లు



కారాగారంలో గడిపారు. అనంతరం తనను విడుదల చేయాలంటూ వారిలో ఒకడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సర్వోన్నత న్యాయస్థానం గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో నిందితులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సభ్యులు సిఫార్సు చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ కోర్టు రెమిషన్ మంజూరు చేయడంతో 202 ఆగస్టు 15న వారంతా విడుదలయ్యారు.

## ఈవీఎంలపై అనుమానాలు తొలగించాల్సిన బాధ్యత మీదే..!

**- ఈసికి జైరామ్ రమేష్ లేఖ**



**ఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, సీనియర్ పొలిటీషియన్ జైరామ్ రమేశ్ ఈవీఎంల పై కేంద్ర ఎన్నికల సంఘానికి మరో లేఖ రాశారు. ఇప్పటికే డిసెంబర్ 30న ఇండియా కూటమి తరఫున తాను రాసిన లేఖకు ఈసీ ఇచ్చిన సమాధానంపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆ మేరకు ఈసీ సమాధానాన్ని తప్పుపడుతూ మరో లేఖ రాశారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్స్‌పై నెలకొన్న సందేహాలపై చర్చించి, అవసరమైన సలహాలు ఇవ్వడం కోసం తాను గత లేఖలో ఈసీతో భేటీకి సమయం కోరానని, కానీ ఈసీ తన డిమాండ్‌ను అంగీకరించ లేదని, పైగా వారి అధికారిక వెబ్‌సైట్‌లోని ఎఫ్ఏక్యూని చదువు కొని సందేహాలు నివృత్తి చేసుకోవాలంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిందని జైరామ్ రమేశ్ ఆరోపించారు. ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లోని ఎఫ్ఏక్యూలో మా ప్రశ్నలకు సమాధానాలు లేవని తెలుపగా.. మా ప్రశ్నలే తప్పుదువని ఈసీ నిర్ధారణ చేసిందని జైరామ్ రమేశ్ విమర్శించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్స్‌పై ప్రజల సమక్షంలో చర్చ జరగాలని మేం ఎందుకు పట్టుబట్టడు తున్నామో.. ఈసీ సమాధానం స్పష్టం చేస్తున్నదని ఆయన చెప్పారు. అందుకే తాము ఈవీఎంలు, వీవీప్యాట్స్ పనితీరుపై సందేహాలు లేవనెత్తుతున్నామన్నారు. ఈ మేరకు ఆయన తాజాగా ఈసీకి రాసిన లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## హజ్ కోటాపై ఒప్పందం చేసుకున్న భారత్-సౌదీ అరేబియా

**జెడ్డా:** హజ్ కోటాపై భారత్-సౌదీ అరేబియా తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2084 సంవత్సరానికిగాను భారత్ నుంచి 1,75,025 మంది యాత్రికులకు సౌదీ అవకాశం కల్పించనుంది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరఫున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీ, విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి మురళీధరన్... సౌదీ తరఫున హజ్ మినిస్టర్ డాక్టర్ తౌఫిగ్ అల్ రబియా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కోటా ప్రకారం... 1,40,120 సీట్లు హజ్ కమిటీ ద్వారా వెళ్లే వారికి కేటాయిస్తారు. 35,005 సీట్లు ప్రైవేటు ఆపరేటర్ల నుంచి వచ్చే వారికి ఇవ్వనున్నారు. యాత్రికులకు కీలక సమాచారం అందించడంలో భారత్ చేపట్టిన డిజిటల్ కార్యక్రమాలను సౌదీ బృందం అభినందించింది. వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం, యాత్రికుల



శ్రేయస్సుకు పెద్దపీట వేయడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు స్మృతి ఇరానీ పేర్కొన్నారు. ఈ చర్చల సందర్భంగా వారు చూపిన స్ఫూర్తి, సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు జెడ్డాలోని అబ్దులజీజ్ ఎయిర్ పోర్టులోని హజ్ టెర్మినల్‌ను సందర్శించారు.

హజ్, ఉమ్రా యాత్రల కోసం మక్కా, మదీనాలకు వెళ్లే భారతీయుల కోసం సత్వర వీసా పరిష్కారం, అదనపు విమానాలు, రవాణాపరమైన సౌలభ్యం వంటి చర్యలు తీసుకొన్నట్లు ఇటీవల సౌదీ ప్రకటించింది. గత నెల భారత పర్యటనకు వచ్చిన తౌఫిగ్ అల్ రబియా పలు కీలక విషయాలు వెల్లడించారు. భారత యాత్రికులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పలు కార్యక్రమాలు రూపొందించామన్నారు. ఉమ్రా వీసాను 90 రోజులకు పొడిగించడం, పెరుగుతున్న భారత యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నాలుగు రోజుల ప్రయాణ వీసా ఆవిష్కరణ వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

# మాల్దీవులపై భారతీయుల ఆగ్రహం

**- బాయ్‌కాట్ చేయాలంటూ ప్రముఖుల పిలుపు**

**- ఫ్లైట్ బుకింగ్స్ నిలిపేసిన ఈజీమైట్రిప్**

**న్యూఢిల్లీ:** లక్ష్యదీప్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోడీపై మాల్దీవులు ఎంపీలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై భారతీయులు భగ్గుమంటున్నారు. మాల్దీవులకు పర్యాటకం కోసం వెళ్లకుండా బాయ్‌కాట్ చేయాలంటూ పిలుపినిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా మాల్దీవులపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోంది. లక్ష్యద్వీప్ అభివృద్ధి చెందితే మాల్దీవుల కు వచ్చిన సమస్య ఏంటీ...? అని స్థానిక ఎంపీ మహమ్మద్ ఫైజల్ ప్రశ్నించారు. భారత్-మాల్దీవుల వివాదంపై ఆయన స్పందించారు. "భవిష్యత్తులో లక్షద్వీప్ కచ్చితంగా పర్యాటక ప్రాంతంగా మారుతుంది. ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందలేదు. ప్రధాని ఇక్కడికి వచ్చి ఒక రోజు గడిపారు. పర్యాటక కోణంలో ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా కొన్ని విషయాలు మాట్లాడారు. యువతకు ఉద్యోగాలు సృష్టించేలా ప్రభుత్వాలకు పర్యాటక విధానం ఉండాలని నేను ఎప్పుడూ కోరుకుంటాను. దీంతో మాల్దీవులకు వచ్చిన సమస్యేమిటీ" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్‌లో పర్యటించడంపై మాల్దీవుల మంత్రులు మరియం షివునా, మల్షా షరీఫ్, అబ్దుల్లా మజూం అక్కసు వెళ్లగక్కి. దారుణ వ్యాఖ్యలు చేశారు. దీనిపై భారతీయుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అటు కేంద్ర ప్రభుత్వమూ తీవ్రంగా స్పందించింది. దీంతో మాల్దీవుల ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు చేపట్టింది. భారత ప్రధానిపై వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులను సస్పెండ్ చేసింది. మంత్రుల వ్యాఖ్యలను మాలెలోని భారత హైకమిషన్ వర్గాలు మాల్దీవుల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. భారత్-మాల్దీవుల దౌత్య వివాదం మరింత వేడెక్కింది. తాజాగా భారత విదేశాంగ శాఖ మాల్దీవుల దౌత్యవేత్త ఇబ్రహీం షాహీ బ్‌కు సమన్లు జారీ చేసింది. సోమవారం ఉదయం ఆయన మన విదేశాంగ శాఖ కార్యాల యానికి వెళ్లి వచ్చారు.



**అంత ఖర్చు పెట్టి మాల్దీవులకు ఎందుకు వెళ్లాలి: ఎడెల్‌వీస్ సీఈఓ రాధిక గుప్తా**

భారత్-మాల్దీవుల వివాదంపై మన దేశ ప్రముఖులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఎడెల్‌వీస్ సీఈఓ. రాధిక గుప్తాఎక్స్‌లో పోస్టు పెట్టారు. మన దేశంలో పర్యాటక ప్రాంతాలు ఉండగా... మాల్దీవుల పర్యటన కోసం ప్రజలు అంతమొత్తం ఎందుకు వెల్తిస్తారో...? అని ప్రశ్నించారు. "మన పర్యాటక రంగ సమర్థతపై నాకు నమ్మకం ఉంది. మనకు లక్షద్వీప్, అండమాన్ వంటి ప్రాంతాలు ఉండగా... మాల్దీవులకు ఎందుకు వెళ్లాల్సి వస్తుందని ఎప్పుడూ ఆలోచిస్తుంటా..? దానికి సమాధానమే 1. మౌలిక సదుపాయాలు 2. మార్కెటింగ్. ఇటీవలి మోదీ పర్యటన ఈ ప్రాంతాలపై దృష్టిసారించేలా చేసింది. మరెక్కడా లేని విధంగా లగ్జరీని అందించడం ఎలాగో మన హోటల్ బ్రాండ్‌లకు తెలుసు. ప్రపంచస్థాయి టూరిజం అనుభవాన్ని అందించడం కోసం భారత ఆతిథ్యాన్ని మరింత మెరుగుపర్చుకుందాం' అని ఎడెల్‌వీస్ సీఈఓ రాధిక గుప్తా సూచించారు. భారత్‌కు వ్యతిరేకంగా మాల్దీవుల మంత్రులు చేసిన కామెంట్లపై నెటిజన్లు బాయ్‌కాట్ ట్రెండ్ మొదలుపెట్టారు. క్రికెటర్లు, సినీ, వ్యాపార, రాజకీయ రంగ ప్రముఖులు ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాల చిత్రాలను షేర్ చేస్తున్నారు. ఈ ట్రెండ్ తమ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని మాల్దీవుల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మాల్దీవులకు ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేసిన ఈజీమైట్రిప్**

భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్‌మైట్రిప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేయాలని సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సంస్థ ఢిల్లీ కేంద్రంగా సేవలు అందిస్తోంది. నిషాంత్ పిట్టి, రికాంత్ పిట్టి, ప్రశాంత్ పిట్టి దీనిని 2008లో స్థాపించారు. గతవారం లక్షద్వీప్‌లో పర్యటించి సాహసాలు చేయాలనుకునేవారు. ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. వెంటనే ఈజ్‌మైట్రిప్ స్పందించింది. 'లక్షద్వీప్ లోని బీచ్‌లు కూడా... మాల్దీవులు, సీషెల్స్‌లో వలే బాగుంటాయి. మన ప్రధాని ఇటీవల వెళ్లిన ప్రాంతంలో పర్యటనల నిమిత్తం మా సంస్థ క్రేజీ ఆఫర్లు తీసుకురానుంది' అని వెల్లడించింది. చలో లక్షద్వీప్ హ్యాష్‌ట్యాగ్‌ను జోడించింది. ఈలోపే వివాదం చెలరేగడంతో అక్కడి మంత్రుల వ్యాఖ్యలకు నిరసనగా ఈజ్‌మైట్రిప్ తాజా నిర్ణయం తీసుకుంది. ఈ వివాదంపై మాల్దీవుల మాజీ మంత్రి అహ్మద్ మహ్లూఫ్ స్పందించారు. 'సన్నిహిత పొరుగుదేశంపై చేసిన వ్యాఖ్యలతో నెలకొంటున్న పరిణామాలపై ఆందోళన చెందుతున్నాను. మాల్దీవుల పర్యటనలను భారతీయులు బహిష్కరిస్తే... అది మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఇటువంటి ప్రచారం నుంచి మనం కోలుకోవడం కష్టం. అందుకే ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలి' అని సూచించారు. 'మా నేతలు చేసిన వ్యాఖ్యలపై భారతీయులు ఆగ్రహంగా ఉన్నారు. ఆ మాటలు సిగ్గుచేటు. వివక్షాపూరితమైనవి. ఇందుకు భారత్‌కు క్షమాపణలు తెలియజేస్తున్నాను. మా దేశానికి వ్యతిరేకంగా జరుగుతోన్న బాయ్‌కాట్ ప్రచారాన్ని ముగించండి" అని మాల్దీవుల ఎంపీ ఎవా అబ్దుల్లా అభ్యర్థించారు.


16 యూనివర్సిటీల్లో
వీసీలుగా బీసీలకు
పెద్ద పీట వేసింది
ఎవరు ?
జయహో
బీసీ
టీడీపీ బీసీలకి
ఇచ్చింది - 9
జగన్ రెడ్డి
బీసీలకి ఇచ్చింది - 1